BHARATH SAMACHAR DIGITAL

8, నవంబర్ 2025, శనివారం భారత్ సమాచార్

మద్యానికి బానిసై ఉరి వేసుకుని ఆత్మహత్య



భారత్ సమాచార్, ఆదిలాబాద్ జిల్లా: మద్యానికి బానిసైన వ్యక్తి మద్యం మత్తులో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన తానూర్ మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బామ్ని గ్రామానికి చెందిన బాశెట్టి రాజు (40) అనే వ్యక్తి బోసి గ్రామ శివారులో గల దాబాలో వంట మనిషిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు.ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మధ్య మత్తులో రాజు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హన్మాండ్లు తెలిపారు.

మరిన్ని కథనాలు:

> ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

© 2025 Bharath Samachar